ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి
ఆదివారం | 21 ఏప్రిల్, 2024 | పేజీలు : 05

# కాంగ్రెస్‌లో చేరిన మాజీ వైస్ ఎంపిపి

**ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట:** ఎల్లారెడ్డిపేటమండలం రాజన్నపేట గ్రామానికి చెందిన మాజీ మండలపరిషత్ ఉపాధ్యక్షుడు సింగిరెడ్డిబాల్‌రెడ్డి, గొల్లపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ మర్రివెంకట్‌రెడ్డి కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. శుక్రవారం బీసీ సంక్షేమ శాఖమంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ కండువాకప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరడానికి సహకరించిన ముష్కం దత్తాద్రిగౌడ్‌ను ప్రశంశించారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దొమ్మట నర్సయ్య, పార్టీ మండలధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి, శ్రీనివాస్, భూపాల్‌రెడ్డి ఉన్నారు.



# నిబంధనల మేరకు వరిధాన్యం కొనుగోలు చేయాలి



**ప్రజాపక్షం/ మంచిర్యాల ప్రతినిధిః** రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం ఆదేశాల మేరకు జిల్లాలో ఏర్పాటు చేసిన పరిధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా రైతుల వద్ద నుండి నిబంధనల మేరకు నాణ్యమైన ధాన్యం కొనుగోలు చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సబావత్ మోతిలాల్ అన్నారు. శనివారం దండేపల్లి మండలం వెల్గనూర్లో ఏర్పాటు చేసిన పరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో ఏర్పాటు చేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాలలో కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలని, కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే ట్యాగింగ్ చేయబడిన రైస్ మిల్లులకు తరలించాలని నిర్వాహకులను ఆదేశించారు. జిల్లాలో 262 వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను కేటాయించడం జరిగిందని, ఇందులో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థకు 105, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలకు 130, డిసిఎంఎస్‌కు 27 కొనుగోలు కేంద్రాలను కేటాయించడం జరిగిందని తెలిపారు. మండల ప్రత్యేక అధికారులు, వ్యవసాయ అధికారులు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు సమన్వయంతో పని చేసి వరిధాన్యం కొనుగోలు ప్రక్రియలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పర్యవేక్షించాలని తెలిపారు. రైతులు ధాన్యాన్ని కల్లాల్లో శుభ్రపర్చుకొని, తప్ప, తాలు, మట్టిగడ్డలు లేకుండా నిబంధనలకు లోబడి తేమ శాతం ఉండేలా నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చేలా అవగాహన కల్పించాలని తెలిపారు. రైతులు కొనుగోలు ప్రక్రియలో సందేహాలు, ఫిర్యాదుల కొరకు కంట్రోల్ రూమ్ నం.6303928682 లో సంప్రదించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో వరిధాన్యం కొనుగోలు కేంద్రం నిర్వాహకులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# చదివే విద్యార్థులకు పరిశుభ్రమైన భోజనాన్ని అందించాలి

**ప్రజాపక్షం/నిర్మల్ ప్రతినిధిః** ప్రభుత్వ సంస్థల్లో చదివే విద్యార్థులకు పరిశుభ్రమైన భోజనాన్ని అందించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ అధికారులను ఆదేశించారు.శనివారం సర్సాపూర్(జి) కేజీవీబీ పాఠశాలలో వంట గది,డైనింగ్ హాల్,వంట కోసం ఉపయోగించే వాటర్ ట్యాంకును పరిశీలించి అధికారులకు ఆయన పలు సూచనలు చేసారు.ఫుడ్ ఫాయిజన్ వలన అస్వస్థతకు గురైన విద్యార్థినులను ఆరోగ్య పరిస్థితిని అధికారులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,ఫుడ్ ఫాయిజన్ వలన అస్వస్థతకు గురైన విద్యార్థులకు మెరుగైన వైద్య చికిత్సలు అందించాలని ఆదేశించారు.ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని సూచించారు.మరోసారి ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని సూచించారు.మరోసారి ఇలాంటి సంఘటనలు జరిగితే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.ప్రతిరోజు మెనూ ప్రకారం శుభ్రమైన భోజనం అందించాలని ఆదేశించారు.భోజనానికి నాణ్యమైన కూరగాయలు,సరుకులనే వాడాలని అన్నారు. ఈ ఘటనకు సండందిచి నివేదికను అందజేయాలని ఆదేశించారు.నీటి సరఫరాకి సంబందించిన వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు.మిషన్ భగీరథ నీరు ప్రతీ ఒక్కరికి అందేల విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.నిరంతరం నీటి ట్యాంకులను శుభ్రం చేస్తూ,క్లోరినేషన్ చేయాలనీ సూచించారు.అవసరమైన మరమ్మత్తులు పూర్తి చేసి నీటి సరఫరాలో ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు. అనంతరం కుంటాల మండలం ఆర్లి లోని రైస్ మిల్లును కలెక్టర్ సందర్శించి,కస్టమ్ మిల్లింగ్ రైస్(సీఎంఆర్) ను వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు.నిర్ధేశించిన లక్ష్యాన్ని,పూర్తయిన మిల్లింగ్ వివరాలను,మిల్లులోని ధాన్యం నిల్వలు,కెపాసిటీ తదితర అంశాలను నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం నిర్మల్ పట్టణంలోని వైఎస్సార్ కాలనీ,(సాయినగర్) లోని ప్రాథమిక పాఠశాలను కలెక్టర్ పరిశీలించారు.అమ్మ ఆదర్శ పాఠశాలలలో భాగంగా చేపట్టిన పనులు,విద్యార్థులకు అందుతున్న మధ్యాహ్న భోజన వివరాలు సదుపాయాలు తదితర అంశాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమాలలో డీ.ఈ.ఓ రవీందర్ రెడ్డి,డి.ఎం. అండ్ ఎచ్.ఓ ధన్ రాజ్,డి.ఎస్.ఓ నందిత,మిషన్ భగీరథ డి.ఈ సంతోష్,తహసీల్దార్లు శ్రీనివాస్,ఎజాస్ కేజీవీబీ ఉపాధ్యాయులు,అధికారులు,సిబ్బంది గ్రామస్థులు,తదితరులు పాల్గొన్నారు.



# సిఎం సభ ఏర్పాట్లను మంత్రి సీతక్కతో కలిసి పరిశీలించిన డిసిసి

**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ః** ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో ఈ నెల 22 సోమవారం సీఎం ఎనుమల రేవంత్ రెడ్డి గారి పర్యటన ముందస్తు సభ ఏర్పాట్లను పరిశీలించిన ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా మంత్రి దనసరి అనసూయ (సీతక్క) నిర్మల్ డీసీసీ అధ్యక్షులు శ్రీహరి రావు,ఎంపీ అభ్యర్థి ఆత్రం సుగుణ.ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ సభ విజయవంతం చేయాలని ఏర్పాట్లాలో ఎక్కడలో పొలు లేకుండా చూడాలని,కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి ఆత్రం సుగుణ సోమవారం 22న జరగబోయే నామినేషన్ దాఖలు,బారి ర్యాలీ,బహిరంగ సభ కోసం సీఎం రేవంత్ రెడ్డి ఆదిలాబాద్ పట్టణ పర్యటనకు వస్తున్నారన్నారు.కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు తరలి రావాలని అన్నారు ఈ కార్యక్రమంలో నిర్మల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీహరి రావు తో పాటు ఉమ్మడి అదిలాబాద్ జిల్లా లోని అన్ని నియోజకవర్గాల కాంగ్రెస్ నాయకులు నాయన్న గారి మురళి గాజుల రవి కుమార్,మనోజ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



# ఫుడ్ పాయిజన్‌కు గురైన విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించాలి

**ప్రజాపక్షం/ సుల్తానాబాద్ :** పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ పట్టణంలోని శాస్త్రి నగర్ లో గల సాంఘిక సంక్షేమ శాఖ బాలుర గురుకులం లో అల్పాహారం వికటించి.అస్వస్థత గురై స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థుల తో శనివారం పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు మాట్లాడారు. ఆస్పత్రిలో డాక్టర్లతో మాట్లాడి వారికి మెరుగైన వైద్యం అందించాలని అన్నారు. ప్రస్తుతం వారి ఆరోగ్య పరిస్థితి ఎలా ఉందని అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే విజయ రమణారావు వెంట స్థానిక జెడ్పిటిసి మినుపాల స్వరూపారాణి ప్రకాష్ రావు, మున్సిపల్ చైర్మన్ గాజుల లక్ష్మి రాజమల్లు, వైస్ చైర్మన్ బిరుదు సమత కృష్ణ , అంతటి అన్నయ్య గౌడ్, సాయిరి మహేందర్, కుమార్ కిషోర్, అమిరిశెట్టి రాజలింగం, తిరుపతి, అమీనోద్దీన్ తో పాటు తో పాటు పలువురు కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, నాయకులు ఉన్నారు.గురుకులం వద్ద ఏబీవీపీ ధర్నా.సుల్తానాబాద్ పట్టణంలోని గురుకుల పాఠశాలలో ఫుడ్ పాయిజన్ కావడంతో 24 మంది విద్యార్థులు అస్వస్థత గురయ్యారని, దీనికి నిర్లక్ష్యం చేసిన అధికారులను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తూ శనివారం ఏబివిపి రాష్ట్ర హాస్టల్స్ కన్వీనర్ మారవేణి రంజిత్ కుమార్ ఆధ్వర్యంలో హాస్టల్ ముందు ధర్నా చేశారు, ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించాలని డిమాండ్ చేశారు,ఈ కార్యక్రమంలో ఏబీవీపీ హాస్టల్స్ కన్వీనర్ రాసురి ప్రవీణ్, నాయకులు విష్ణు భక్తుల రిషి , సిద్ధార్థ, వినయ్, అనిల్, వివేక్, పూర్ణచందర్, అభిషేక్ , వేణుగోపాల్, చొప్పరి సిద్ధార్థ, శ్రీ హర్ష పలువురు పాల్గొన్నారు.



# అమ్మ ఆదర్శ పాఠశాల అభివృద్ధి పనుల నిర్వహణలో ఉపాధ్యాయుల ఇక్కట్లు

ప్రజాపక్షం/నిర్మల్‌రూరల్‌: పి.ఆర్.టి.యు తెలంగాణ నిర్మల్ జిల్లా శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు యాటకారి సాయన్న,వోడ్నాల రవిరాజుల ఆధ్వర్యంలో జిల్లా విద్యాశాఖ అధికారికి వినతి పత్రం అందేజేశారు.అనంతరం అధ్యక్షులు సాయన్న మాట్లాడుతూ.. అమ్మ ఆదర్శ పాఠశాల అభివృద్ధి పనుల నిర్వహణలో ప్రధానోపాధ్యాయులకు తలెత్తుతున్న ఇబ్బందులను పరిష్కరించాలని అమ్మ ఆదర్శ పాఠశాల అభివృద్ధి పనులను చేపట్టుటలో సమస్యలు తలెత్తుతున్నాయి.గత ప్రభుత్వ హాయంలో పాఠశాలలకు మంజురైన అభివృద్ధి పనులను చేపట్టి పూర్తి చేసినప్పటికీ చెల్లించాల్సిన బిల్లులు పెండింగ్లో ఉన్నాయి.ప్రస్తుం అమ్మ ఆదర్శ పాఠశాల అభివృద్ధి పనులు చేపట్టి సకాలంతో పూర్తి చేయించాలని,ప్రధానోపాధ్యాయులకు ఒత్తిడి తెస్తున్నారు.పనులు చేపట్టి పూర్తిచేస్తే 25 శాతం అడ్వాన్స్ పోను మిగతాడబ్బుల చెల్లింపులకు బాధ్యులెవరు.పనులు చేపట్టే వ్యక్తులు పలు అనుమానాలను వ్యక్తపరుస్తున్నారు.ప్రభుత్వ నిబంధనల ప్రకారం వేసవి ఎండల తీవ్రత దృష్ట్యా పాఠశాలలు ప్రస్తుతం ఉదయం పూటకు పరిమితం చేశారు.పనులు మంజురైన పాఠశాల ప్రధానోపాధ్యాయులు సాయంత్రం 5 గంటల వరకు పాఠశాలలో ఉండి తీరాలని ఆదేశిస్తున్నారు.అదేవిధంగా సెలవు దినమైన ఆదివారం సైతం పాఠశాలకు హాజరై పనులను పర్యవేక్షించాలని ప్రధానోపాధ్యాయులకు ఒత్తిడి చేస్తున్నారు.ఈ విధానం వల్ల చెక్కు జారీ చేసిన వారు చెక్కును పొందిన వారు బాధ్యత వహించవలసి ఉంటుంది.అవకతవకలు జరిగిన సందర్భంలో బాధ్యులను చట్ట ప్రకారం ప్రశ్నించడానికి అవకాశం ఉంటుంది.అమ్మ ఆదర్శ పాఠశాల పనుల్లో చెక్కుల విధానం లేని కారణంగా ఓచారు విధానం ద్వారా బ్యాంకు నుండి ప్రధానోపాధ్యాయులు నగదుగా మార్చుకొని పనులు చేపట్టే వారికి చెల్లింపులు



చేయాలంటున్నారు. ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత ఉన్న విషయం తమరికి విధితమే కీలక సమయములో జుమ్ మీటింగ్ల పేరిట గంటల తరబడి సమయం హెచ్చించడం జరుగుతున్నది.తరగతిగదుల్లోని ప్రధానోపాధ్యాయులు మీటింగుకు పరిమితం కావడంతో విద్యార్థులు నష్టపోతున్నారు.గమనించగలరు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు బామండ్ల శంకర్ నాయకులు సురేష్,అడవ శ్రీకాంత్,హరీష్,తదితారులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు పరామర్శ



ప్రజాపక్షం /మల్లాపూర్ : మండలంలోని గుండంపల్లి రాఘవపేట గ్రామాలలో ఇటీవల మృతి చెందిన వ్యక్తుల కుటుంబాలను జువ్వాడి కృష్ణారావు శనివారం పరామర్శించారు. గుండంపల్లి గ్రామానికి చెందిన అండెం రాజేష్ తల్లి ఇటీవలే మరణించగా వారిని పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అలాగే రాఘవపేట గ్రామానికి చెందిన మాదం గంగాధర్ ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో ప్రమాదవశాత్తు మృతి చెందగా, బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. ఈయన వెంట మాజీ సర్పంచ్ భూపెల్లి దేవయ్య, లక్ష్మారెడ్డి, బాపురెడ్డి, గంగారెడ్డి, నాయకులు తోట సంతోష్, లక్ష్మారెడ్డి నర్సయ్య, మహేందర్ రెడ్డి పాల్గొన్నారు.

## కస్తూర్బా విద్యార్థులకు పరామర్శ



ప్రజాపక్షం/నిర్మల్ రూరల్: నిర్మల్ జిల్లా నర్సాపూర్ మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాల హాస్టల్ విద్యార్థుల ను పరామర్శించిన అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు బత్తుల రంజిత్ కుమార్, హాస్టల్లో ని విద్యార్థులకు సరైన భోజన వసతులు అందడం లేదని ఇలా విద్యార్థులకు ఫుడ్ పాయిజన్ కావడం ఇదా రెండవసారి అని విద్యార్థులు వారు ఆరోగ్యంగా మెరుగయ్యేంతవరకు హాస్పిటల్ ఖర్చులను ప్రభుత్వమే భరించాలని డి ఇ ఓ,జిల్లా కలెక్టర్ నర్సాపూర్ కేజీబీవీ హాస్టల్ సందర్శించి అక్కడ ఉన్నటువంటి సమస్యలను పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. పట్టణ అధ్యక్షులు కత్తి నవీన్,జిల్లా ఉపాధ్యక్షులు దామ భూమేష్,ప్రధాన కార్యదర్శి జైల లింగయ్య, సిద్ధార్థ, రాజేందర్ తదితరులు ఉన్నారు.

## కొలువుదీరిన నిర్మల్ ఇండియన్ మెడికల్ అసోసియేషన్



ప్రజాపక్షం/నిర్మల్ రూరల్ : ఇండియన్ మెడికల్ అసోసియేషన్ నిర్మల్ శాఖ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవ వేడుక ఘనంగా ఐఎంఏ భవన సముధాయం లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఇండియన్ మెడికల్ అసోసియషన్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పి కాళీ ప్రసాద్ రావు,ఐఎంఏ జాతీయ ఉపాధ్యక్షులు డాక్టర్ ఈ రవీందర్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు హాజరయ్యారు.తొలుత కార్యక్రమంలో భాగంగా జ్యోతి ప్రజ్వలన గావించి నూతన అధ్యక్షుడిగా డాక్టర్ మురళీధర్ గా ఎన్నుకున్నారు. తరువాత వైద్యులంతా కలిసి ప్రతిజ్ఞ చేయడం జరిగింది.ఈ సందర్భంగా విచ్చేసిన అతిథులు డాక్టర్ రవీందర్ రెడ్డి మాట్లాడుతూ వైద్య వృత్తిని వ్యాపారంలా కాకుండా సామాజిక బాధ్యతగా నిర్వహించాలని పేర్కొన్నారు. రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కాళి ప్రసాద్ మాట్లాడుతూ వైద్య వృత్తి ఎంతో పవిత్రమైనదని,విలువలతో ప్రమాణాలు పాటిస్తూ నాణ్యమైన వైద్యన్ని ఆసుపత్రికి వచ్చే రోగులకు అందించాలని,రాష్ట్రంలో వైద్య కళాశాలలు పెరిగినప్పటికీ మౌలిక వసతుల కూడా కల్పించాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో నిర్మల్ సీనియర్ వైద్యులు డాక్టర్ అప్పాల చక్రధారి,ప్రధాన కార్యదర్శి డాక్టర్ ప్రమోద్ చంద్ర రెడ్డి, కోశాధికారి డాక్టర్ ముఖేష్,సమాచార ప్రతినిధి డాక్టర్ ఉప్పు కృష్ణంరాజు,మహిళ ప్రతినిధి డాక్టర్ సరోజ రామణగౌడ్,ఉపాధ్యక్షులు డాక్టర్ రాకేష్,డాక్టర్ చింతపండు రవి,సంయుక్త ప్రధాన కార్యదర్శి రఘునందన్ రెడ్డి,డాక్టర్ సుచిన్,డాక్టర్ రామకృష్ణ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు,మహిళా వైద్యులు ఇండియన్ డెంటల్ అసోసియేషన్ దంత వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

## రాణి రుద్రమరెడ్డి వాఖ్యలు సరికాదు

ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల ప్రతినిధి : నేత కార్మికుల విషయంలో బిజెపి నాయకురాలు రాణి రుద్రమ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై




కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల పట్టణ అధ్యక్షుడు చొప్ప దండి ప్రకాష్ అగ్రహం వ్యక్తం చేశారు. శనివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో చొప్పదండి ప్రకాష్ తో పాటు నాయకులు మాట్లాడుతూ సిరిసిల్ల నేత కార్మికుల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం 50 కోట్ల బకాయిలు విడుదల చేయడం బండి సంజయ్ పోరాటం వల్లే అంటూ తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. సిరిసిల్ల నియోజకవర్గంలో కేంద్ర నుంచి పండించండి అన్నారు. సిరిసిల్లకు రావలసిన టెక్స్ టైల్ జోన్ వరంగల్ తరలి పోయినప్పుడు ఏం చేశారని ప్రశ్నించారు. పనిచేస్తున్న ప్రభుత్వంపై తప్పుడు ప్రచారం మానుకోవాలని అన్నారు. సమావేశంలో నాయకులు ఆకునూరి బాలరాజు, గోనె ఎల్లప్ప, యేల్లే లక్ష్మీనారాయణ, వైద్య శివప్రసాద్, మ్యాన ప్రసాద్, నేరెళ్ల శ్రీకాంత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంద్రవెల్లి అమరవీరులకు ఘన నివాళి

ప్రజాపక్షం/నిర్మల్ రూరల్: ఇంద్రవెల్లి అమరవీరుల స్తూపం వద్ద ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇంచార్జ్ మంత్రి ధనసరి అనసూయ(సీతక్క) నిర్మల్ జిల్లా డీసీసీ అధ్యక్షులు కూచాడి శ్రీహరి రావు శనివారం ఇంద్రవెల్లి లోని అమరవీరుల స్థూపం వద్ద అమరవీరులకు నివాళులు అర్పించారు.వారిని త్యాగాలను స్మరించుకుంటూ వారి త్యాగాలు వృధా పోలేదని అన్నారు.జల్ జంగల్ జమీన్ కోసం తమ ప్రాణాలు సైతం లెక్కచేయకుండా పోరాడి ప్రాణాలర్పించిన అమరవీరలుల త్యాగం వెలకట్టలేనిది అన్నారు.ఇందులో ఇంచార్జీ మంత్రి సీతక్క,ఖానాపూర్ ఎమ్మెల్యే బొజ్జు,డీసీసీ అధ్యక్షుడు శ్రీహరి రావు,ఆడే గజేందర్,శ్యామ్ నాయక్ , బాపురావు,సయ్యన్న తదితరులున్నారు.

## 'అలుపెరుగని పోరాటం' పుస్తకావిష్కరణ



ప్రజాపక్షం / ఆసిఫాబాద్ : ప్రస్తుతం దేశంలో ప్రశ్నించే గొంతుకులను అణగదొక్కే ప్రయత్నం జరుగుతుందని వాటిని రక్షించుకునే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బండారి రవికుమార్ పునరుద్ఘాటించారు. శనివారం జిల్లా కేంద్రంలోని లయన్స్ క్లబ్ కార్యాలయంలో కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి దుర్గం దినకర అధ్యక్షతన నిర్వహించిన ప్రబీర్ పుర్కాయస్థ ఆంగ్లంలో రాసి బోడపట్ల రవీందర్ చే తెలుగులోకి అనువాదం చేయబడ్డ అలుపెరుగని పోరాటం పుస్తకావిష్కరణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రబీర్ పుర్కాయస్థ జర్నలిజం ద్వారా ప్రభుత్వ తప్పులను ఎత్తిచూపగా ఆయనను ఉపా కేసు పెట్టి అరెస్టు చేయడం దారుణం అన్నారు. దేశంలో గత పది సంవత్సరాల్లో ఇటువంటి సంఘటనలు ఎన్నో జరిగాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఉపా చట్టం ప్రకారం కేసులు పెట్టడం కేంద్ర ప్రభుత్వం ఆపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టీకానంద్, కార్తీక్, మాలశ్రీ, శ్రీనివాస్, కూశాన రాజన్న, బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు నికోడే రవీందర్, అంబేద్కర్ సంఘ నాయకుడు అశోక్ మహల్కార్, బిసి రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మారుతి పటేల్, ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు చిప్ప సురేష్, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర నాయకుడు చాప్లే సాయిరాం, జగజంపుల తిరుపతి, పంచాయతీ సెక్రటరీల సంఘం జిల్లా అధ్యక్షుడు కృష్ణ, నాయకులు కృష్ణమాచారి, ముంజం ఆనంద్, శ్రీనివాస్, పవన్ కుమార్, నిఖిల్ పాల్గొన్నారు.

## గడప గడపకు కాంగ్రెస్ పార్టీ ప్రచారం

ప్రజాపక్షం /సిర్పూర్ టి : రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో ఆదిలాబాద్ ఎంపి స్థానంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సుగుణ విజయం సాధించే విధంగా గడప గడపకు ప్రచారం నిర్వహించాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా కో ఆర్డినేటర్ లతీఫ్ అన్నారు. శనివారం సిర్పూర్ టి మండల కేంద్రంలోని కాంగ్రెస్ టిపిసిసి రాష్ట్ర మైనారిటీ జనరల్ సెక్రెటరీ అబ్దుల్ షకీల్ నివాసంలో ఏర్పాటు చేసిన ప్రతిక సమావేశంలో కాంగ్రెస్ పార్టీ ఆదిలాబాద్ పార్లమెంట్ డిస్టిక్ కో ఆర్డినేటర్ లతీఫ్ పాల్గొని మాట్లాడారు. పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ఉమ్మడి జిల్లా ఆదిలాబాద్ నుండి సిర్పూర్ టి వరకు గడప గడపకు కాంగ్రెస్ పార్టీ ప్రచారం చేసేందుకు ప్రణాళిక బద్దంగా కార్యచరణ రూపొందించుకొని ముందుకు వెళ్ళాలని అన్నారు. పేద ప్రజల సంక్షేమ పథకాలు అమలు చేయడంలో కాంగ్రెస్ పార్టీ ముందుంటుందని, కాంగ్రెస్ ప్రభుత్వంతోనే ప్రజలకు మేలు జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రధాన మైనారిటీ కార్యదర్శి అబ్దుల్ షకీల్, వికలాంగుల జిల్లా అధ్యక్షులు ఇప్ప శంకర్, ఇఫ్ఫాత్ హుస్సేన్ అఖిల్, సలీం, తదితరులు పాల్గొన్నారు.

## ఆలయంలో చోరీ

ప్రజాపక్షం/కడెం: మండలంలోని సింగపూర్ గ్రామలోని పెద్దమ్మ తల్లి ఆలయం లో నిన్న రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు గుడి తాళంలు పగుల గొట్టి ఆలయం లోకి చొరబడి ఆలయం లోని రెండు హుండిలను పగలగొట్టి హుండీలో ఉన్న డబ్బులను గుర్తు తెలియని దొంగలు దొంగిలించినారని ఆ గుడి యొక్క పూజారి అయన లింగయ్య పిర్యాదు మేరకు కడెం పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నాట్లు ఎస్సై యం.కృష్ణ సాగర్ రెడ్డి తెలిపారు.

## ఐఎన్‌టిఎస్ఓ ఒలంపియాడ్ పోటీ పరీక్షలో విద్యార్థుల ప్రభంజనం



ప్రజాపక్షం/మంచిర్యాల : మంచిర్యాల పట్టణంలోని శ్రీచైతన్య పాఠశాలలో ఇటీవల జరిగిన ఐఎన్టియస్ఓ ఒలింపియాడ్ పోటీ పరీక్షలలో పలువురు విద్యార్థులు జాతీయ స్థాయిలో చోటు సంపాదించుకున్నారు. జాతీయ స్థాయిలో నల్ల అక్షయ గ్రాండ్ ప్రైజ్‌గా ల్యాప్‌టాప్, ద్వితీయ స్థానంలో శ్రీతం రెడ్డి ట్యాబ్, విఖ్యాత రాణా నాలుగవ స్థానంలో, సన్‌శ్రై ఐదవ స్థానంలో నిలిచారు. అంతేకాకుండా 59 మంది విద్యార్థులు గోల్డ్ మెడల్స్‌తో పాటు సర్టిఫికెట్స్, 23 మంది కన్సోలేషన్ బహుమతులు పొందారు. ఈ సందర్భంగా పాఠశాలలో నిర్వహించిన అభినందన సభ కార్యక్రమంలో స్థానిక శాసన సభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు పాల్గొని ప్రథమ, ద్వితీయ బహుమతులు సాధించిన విద్యార్థులు అభినందిస్తూ మెడల్స్ అందజేశారు. విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ భవిష్యత్తులో మంచి విజయాలు సాధించి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్య, ఎజిఎం రాజు, కో ఆర్డినేటర్ శివ కోటేశ్వర్ రావు, ఐపిఎల్ ఇంచార్జ్ సుబ్బారెడ్డి, డీన్ నాగేశ్వర్ రావు, ఇంచార్జ్ రాజు, ఉపాధ్యాయుని, ఉపాద్యాయులు పాల్గొని విద్యార్థులను అభినందించారు.

## మానసిక వికలాంగుల కేంద్రంలో మాజీ మంత్రి కొప్పుల జన్మదిన వేడుకలు




ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి : తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రివర్యులు, పెద్దపల్లి పార్లమెంట్ లోక్సభ నియోజకవర్గ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ జన్మదిన సందర్భంగా పెద్దపల్లి స్ఫూర్తి మానసిక వికలాంగుల ఆశ్రమంలో కేక్ కట్ చేసి అన్నదాన కార్యక్రమం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో గౌరవనీయులు కొప్పుల ఈశ్వర్ వీరాభిమాని పేరుమండ్ల రవళి, ఎండి ఖాదర్, మొగిలి తిరుపతి, దర్ముల రవి, గడ్డం శ్యామ్, జునేది ఖాన్, శ్రీధర్ పటేల్,పోలవేణి నరేష్, అవుల జయరాజు, సంతోష్, కొంకటి తిరుపతి, శుభాకాంక్షలు తెలియజేశారు.

# పోలీస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ చేసిన ఎస్‌పి



**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల ప్రతినిధి:** శనివారం రోజున ఇల్లంతకుంట పోలీస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ చేసి పోలీస్ స్టేషన్ పరిసరాలతో పాటు పోలీస్ స్టేషన్లో పలు రికార్డులను పరిశీలించి, పోలీస్ స్టేషన్లో గల పెండింగ్ కేసుల వివరాలు తెలుసుకొని త్వరితగతిన వాటిని పూర్తి చేయాలని,పోలీస్ స్టేషన్ పరిధిలో ఎలాంటి నేరాలు జరుగుతున్నాయనే అంశాలను అడిగి తెలుసుకొని నేరాల నియాత్రణకు కృషి చేయాలన్నారు. ఎస్‌పి మాట్లాడారు. పోలీస్ స్టేషన్ కి వచ్చే ఫిర్యాదులపై అధికారులు తక్షణమే స్పందించి బాధితులకు న్యాయం జరిగే విధంగా అధికారులు, సిబ్బంది విధులు నిర్వహించాలని, బ్లూకోట్స్, పెట్రో కార్ సిబ్బంది 24 గంటలపాటు ముమ్మరంగా పెట్రోలింగ్ నిర్వహించాలని సూచించారు. పోలీసు సిబ్బంది ప్రతి ఒక్కరు బాధ్యతాయుతంగా ఉంటూ తమ తమ విధులు క్రమశిక్షణతో నిర్వహించాలని, విధుల్లో అలసత్వం ప్రదర్శిస్తే శాఖాపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, సిబ్బందికి ఎలాంటి సమస్యలు ఉన్నా తన దృష్టికి తీసుకరావలన్నారు.పోలీస్ స్టేషన్ పరిధిలో విజిబుల్ పోలీసింగ్ లో భాగంగా ప్రతి రోజు వాహనాల తనిఖీ, డ్రంక్ అండ్ డ్రైవ్ లు నిర్వహించాలని, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించే వారిని గుర్తించి కేసులు నమోదు చేయాలని అన్నారు. లోక్ సభ ఎన్నికల సందర్భంగా ఎన్నికలు శాంతియుతంగా జరిగేలా, ఎన్నికల సమయంలో సమస్యలును సృష్టించే వారి పై పూర్తి నిఘా ఉంచాలన్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలోని నేరస్తుల, రౌడీ షీటర్ల వివరాలు,స్టేషన్ పరిధిలో గల సమస్యాత్మక, సున్నితమైన పోలింగ్ కేంద్రాల వివరాలు తెలుసుకున్నారు. లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న గ్రామాల్లో జిల్లా, కేంద్ర బలగాలతో ఫ్లాగ్ మార్చ్, రూట్ మార్చ్ లు నిర్వహించి ఓటర్ల కు భద్రతా భావాన్ని కలిగించాలన్నారు. సిఐ సదన్ కుమార్, ఎస్ఐ రాజు, సిబ్బంది ఉన్నారు.

## ముమ్మరంగా పారిశుధ్ద్య పనులు



**ప్రజాపక్షం /కాగజ్ నగర్ :** ఈనెల 23వ తేదీ మంగళవారం రోజున హనుమాన్ జయంతి ర్యాలీ సందర్భంగా కాగజ్ నగర్ పట్టణంలోని హనుమాన్ మందిర్ ప్రాంగణంలో ముమ్మరంగా పారిశుధ్య పనులు నిర్వహిస్తున్నారు. పట్టణ పుర వీధుల మీదుగా జరిగే శోభాయాత్రకు విద్యుత్ దీపాల అలంకరణ, పారిశుద్ధ్య పనులు వేగవంతంగా చేయాలని మున్సిపల్ సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ దస్తగిరి, వైస్ చైర్మన్ స్వామిషెట్టి రాజేందర్ ,కౌన్సిలర్స్ ఫిర్సింగుల జైచందర్, కీర్తి రేకశ్రీనివాస్, బంక శివ,నాయకులు వనమాల రాము షైక్ మహబూబ్, వసీం తదితరులు పాల్గొన్నారు.

## హనుమాన్ జయంతి ఉత్సవాల పోస్టర్ ఆవిష్కరణ

**ప్రజాపక్షం / ఆసిఫాబాద్ :** హనుమాన్ జయంతి ఉత్సవాల పోస్టర్ ఆవిష్కరణను ఆలయ కమిటీ సభ్యులు ఆవిష్కరించారు. శనివారం కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని కేస్లాపూర్ ఆలయంలో 23న నిర్వహించే ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని ఆలయ కమిటీ సభ్యులు పేర్కొన్నారు. అనంతరం ఆలయంలో హనుమాన్ జయంతి ఉత్సవాలకు సంబంధించి పోస్టర్లను బిఆర్ఎస్ పార్టీ ఆదిలాబాద్ ఎంపి అభ్యర్థి ఆత్రం సక్కు తో పాటు ఆలయ కమిటీ సభ్యులు, స్వాములు, ఆలయ అర్చకులు ఆవిష్కరించారు. ఉత్సవాల్లో జిల్లాల్లోని ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

## గురుకుల ఫలితాల్లో ఎంపిపిఎస్ చింతగూడ పాఠశాల విద్యార్థుల ప్రతిభ

**ప్రజాపక్షం/ కాగజ్ నగర్ రూరల్ :** తెలంగాణ గురుకుల కామన్ ఎంట్రెన్స్ టెస్ట్ 2024 పరీక్ష ఫలితాల్లో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల చింతగూడ విద్యార్థులు ప్రతిభకనబరిచి గురుకుల పాఠశాలలో 5వ తరగతిలో ప్రవేశానికి నలుగురు విద్యార్థులు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.లక్ష్మీ నారాయణ తెలిపారు.ఈ శిక్షణ వల్ల ఎంపిపిఎస్ చింతగుడ పాఠశాల నుండి ఏముర్ల సుహాని, పెబ్బర ధరణి, అజిత్ రహానే, నీలం ఆర్యన్ ఎంపికయ్యారని, అదేవిధంగా ప్రాథమిక పాఠశాల బలగల గ్రామానికి చెందిన జి. లక్ష్మి , కోయవాగు గ్రామానికి చెందిన రాంటెంకి గ్రీష్మ లు గురుకుల పాఠశాలలో ఎంపిక కావడం జరిగింది.

## ప్రజా ఫిర్యాదులలో ఎటువంటి జాప్యం చేయరాదు




**ప్రజాపక్షం/ఆసిఫాబాద్ :** కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ఎస్.పి కె.సురేష్ కుమార్ ఆసిఫాబాద్ పట్టణ పోలీస్ స్టేషన్ ను శనివారం ఆకస్మిక తనిఖీ చేసి పోలీస్ స్టేషన్ సిబ్బంది నిర్వహిస్తున్న విధుల గురించి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అదేవిదంగా పోలీస్ స్టేషన్ లో కేసులకు సంబంధించిన ఫైళ్లను, పోలీస్ స్టేషన్ కు సంబంధించిన రికార్డులను పరిశీలించారు. స్టేషన్లో సిసిటిఎన్ఎస్ లోని ఎఫ్ఐఆర్, చార్జిషీట్, మీసేవ, హెచ్ఆర్ఎంఎస్ అన్ని అప్లికేషన్లను పరిశీలించారు. అనంతరం సిబ్బందికి పలు సూచనలు చేశారు. పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదిదారులతో మర్యాదపుర్యకంగా ఉంటూ వారి యొక్క సమస్యలను ఓపికతో విని వాటిని పరిష్కరించాలని, ప్రజలకు మంచి సేవలు అందించేందుకు కృషి చేయాలని సూచించారు. అదేవిధంగా పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతి ఫిర్యాదును ఆన్లైన్లో ఎంటర్ చేయాలని తెలియజేశారు. సిబ్బంది పోలీసు స్టేషన్ లోని ప్రతి గ్రామం గురించి అవగాహన కలిగి ఉండాలని, ప్రజలతో మమేకమై, ప్రజలకు మరింత చేరువ కావాలని తెలిపారు. ఉత్తమ పనితీరు కనబరిచిన వారికి ప్రతిఫలం దక్కుతుందని తెలియజేశారు.అదేవిదంగా ప్రజలకు ఎప్పుడు అందుబాటులో ఉంటూ ప్రజల సమస్యలను పరిష్కరించాలని సూచించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో గస్తీ వాహనాలను నిరంతరం గస్తీలో తిప్పాలని, బీట్లు, పెట్రోలింగ్ సక్రమంగా నిర్వహించాలని అన్నారు. స్టేషన్ రికార్డులను, పరిసరాలను, శుభ్రంగా ఉంచాలని తెలిపారు. పోలీస్ స్టేషన్ సిబ్బంది యొక్క విధి విధానాల గురించి సూచించే 5 ఎస్ విధానం ను పోలీస్ స్టేషన్ లో అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆసిఫాబాద్ సి.ఐ సతీష్, ఎస్.ఐ పాల్గొన్నారు.

## కబ్జా భూమిలో కంచెను తొలగించిన అధికారులు



**ప్రజాపక్షం/పెంచికల్ పేట్ :** మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో ఉన్న ప్రభుత్వ భూమి తమదే అంటూ కొంత మంది వ్యక్తులు ఈ నెల 7న పోల్స్ వేసి కంచె ఏర్పాటు చేశారు. ఎల్కపల్లి పంచాయతీ ఆధీనంలో ఉన్న ప్రభుత్వ భూమి ఎలా కబ్జా చేస్తారు అంటూ పంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్ వారిని అడ్డుకోగా ఆయన విధులకు ఆటంకం కలిగించి దర్జాగా కంచె వేశారు. ప్రభుత్వ భూమి కబ్జా కు ప్రయత్నించిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారి ఎంపిడిఒ, ఎంపిఒ, స్థానిక ఎస్ఐ కి పంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్ ఫిర్యాదు చేశారు. ఇటీవలే స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి ముందు కబ్జా చేసి కంచె వేసిన వ్యక్తులను తహసీల్దార్ వెంకటేశ్వర్ రావు విచారించగా ప్రభుత్వ భూమి అని నిర్ధారణ కావడంతో శనివారం తహసీల్దార్ వెంకటేశ్వర్ రావు, ఎంపిడిఒ ఆల్బర్ట్, ఎంపిఒ గంగాసింగ్ పంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్ పోలిస్ సిబ్బందితో కబ్జా చేసిన కంచెను, పోల్స్ ని తొలగించారు. ప్రభుత్వ భూమిని కబ్జా నుంచి కాపాడిన అధికారులకు ప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## నేను పని చేయను.. ఎక్కడ చెప్పుకుంటావో చెప్పుకో



**ప్రజాపక్షం/శ్రీరాంపూర్ :** శ్రీరాంపూర్ ప్రాంతం జిఎం కార్యాలయంలోని సింగరేణి అధికారి డిజిఎం పర్సనల్ పి.అరవిందరావు కార్మికులు పనులు అడిగితే నేను మీకు పనులను చేయను ఎక్కడ చెప్పుకుంటారో చెప్పుకో అని అహంకారపూరితమైన మాటలు మాట్లాడుతున్నాడని పేరం రమేష్ అన్నారు. శనివారం ఆయన సమస్యల పరిష్కారం కొరకు జిఎం కార్యాలయం ముందు బైఠాయించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 2019 సంవత్సరంలో వెంకటేశ్వర స్వామి ఆలయం విషయంలో తనకు ఛార్జ్ షీట్ ఇవ్వడం జరిగిందని, ఛార్జ్ షీట్ కు సమాధానం ఇచ్చానని పేర్కొన్నారు. 2021 వ సంవత్సరంలో రావలసిన ప్రమోషన్‌కు ఛార్జ్ షీట్ అడ్డు చూపుతూ కాలయాపన చేస్తున్నారని ఆరోపించారు. ఎన్నిసార్లు అడిగినా డిజిఎం పర్సనల్ పి.అరవిందరావు పనిగట్టుకొని దాటవేస్తూ మాచేతుల్లో ఏమీ లేదని, కొత్తగూడెం హెడ్ ఆఫీస్ కు పంపిస్తున్నారని తెలిపారు. కానీ హెడ్ ఆఫీస్ వాళ్ళు సంబంధిత అంశం జిఎం పరిధిలో ఉంటుందని లెటర్ పంపించడం జరిగిందన్నారు. ఎస్టేట్ డిపార్ట్మెంట్, ఐకెఓసిపి పేరుతో 4 సంవత్సరాలుగా కాలయాపన చేస్తూ కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశాడు. సదరు అధికారి పి.అరవింద్ రావు కార్మికులు వారి సమస్యల పైన కార్యాలయానికి వెళ్తే చులకనగా మాట్లాడడంతో పాటు హేళన చేయడం, సంబంధిత పనిని చేయను ఎక్కడ చెప్పుకుంటావో చెప్పుకోమని బెదిరించడం వంటి అహంకారపు మాటలు మాట్లాడుతున్నారని అన్నారు. కార్మికులకు రావలసిన ప్రమోషన్లను నెలల తరబడి ఇవ్వకుండా జాప్యం చేయడం, ఆఫీస్ ఆర్డర్లు లేట్ చేయడం, విజిలెన్స్ పేర్లతో బెదిరించడం ఎదురు మాట్లాడిన వారిని మనసులో పెట్టుకొని వేధించడం వంటి చర్యలను ఖండిస్తున్నానని ఆయన తెలిపారు.

## ప్రభుత్వమే మొక్కజొన్న కొనుగోలు చేయాలి



**ప్రజాపక్షం/లోకేశ్వరం :** రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన మొక్కజొన్న పంటను ప్రభుత్వం కొనుగోలు చేయాలని భారాస ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు నముల్ల భోజన్న డిమాండ్ చేశారు.రాజురాలో రైతులు నూర్పిడి పూర్తయి ఆరబోసిన మొక్కజొన్న పంటను పరిశీలించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ రైతులు రాత్రనకా పగలనకా కష్టపడి పండించిన మొక్కజొన్న పంటను దళారులకు అమ్మి మోసపోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.రాష్ట్ర ప్రభుత్వం మొక్కజొన్న పంటను మార్క్ ఫెడ్ ద్వారా కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని ప్రస్తుతం అకాల వర్షాలు కురుస్తుండడంతో రైతులు ఆందోళనకు గురి అవుతున్నారు.ప్రభుత్వం రైతులను అన్ని విధాలా ఆదుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో భారాస నాయకులు ఆయిటి భీమయ్య,రైతులు పాల్గొన్నారు.

## స్నేహానికన్న మిన్న లోకాన లేదురా..



**ప్రజాపక్షం/కడెం :** మండలంలోని పెద్దూర్ తండాకు చెందిన స్నేహితుడు ఫోటో గ్రాఫర్ సుధాకర్ ఆనారోగ్యంతో మరణించగా,2009 ఎస్సెస్సి క్లాస్ మేట్ బ్యాచ్ కు చెందిన పెద్దూర్ యువకులు శోకసంద్రంలో ఉన్న స్నేహితుడి కుటుంబానికి అండగా నిలిచారు.20 వేల నగదు పోగు చేసి మృతుడి భార్య రజితకు అందించారు. అతని అకాల మరణం పట్ల ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ పరామర్శలో క్లాస్మేట్స్ శ్రీరామ్, ప్రశాంత్, అంజన్న, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి ఎంపీ అభ్యర్థిని అధిక మెజారిటీతో గెలిపించాలి



**ప్రజాపక్షం/లక్ష్మ ణచందా:** మండలంలోని పొట్టపల్లి కె గ్రామంలో శనివారం ఇంటింటికి బిజెపి కార్యక్రమం నిర్వహించారు. ప్రచారం కార్యక్రమంలో భాగంగా కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్నటువంటి సంక్షేమ పథకాలను ఉపాధి హామీ కూలీలకు వివరించారు. బిజెపి ఎంపీ అభ్యర్థి గొడం నాగేష్ కు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఓబీసీ మోర్చా మండల అధ్యక్షులు నాగుల రాజు కుమార్, తోడిశెట్టి నితీస్, అఖిల్, సుమంత్, మల్లేష్, హరీష్, నిశాంత్, ప్రశాంత్ ఇతర బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆప్రకటిత కరెంటు కోతలు... బెంబేలెత్తుతున్న ప్రజలు..

**ప్రజాపక్షం/ఖానాపూర్ :** ఖానాపూర్ మున్సిపాలిటీలో గత కొద్ది రోజుల నుంచి అప్రకరిత కరెంటు కోతలు అదికమవడంతో ప్రజలు ఇసూరుమంటున్నారు. గత మూడు, నాలుగు రోజుల నుండి ఎండలు దంచి కొట్టడంతో, ప్రజలు ఇంట్లో ఫ్యాన్లు, కూలర్లు, వాడడం అధికమైంది. ఇదే సమయంలో రోజుకు కనీసం కొంత సమయమైనా, కరెంటు, ఆయా కరణాలవల్ల తీసివేయడంతో ప్రజలు తీవ్ర ఆందోళనకు గురువుతున్నారు. ఈ నేపథ్యంలో శుక్రవారం మధ్యరాత్రి సుమారు గంట పైచిలుకు విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో, ప్రజలందరూ ఇండ దాబాలపైకి ఎక్కి కాలం గడిపారు.బయట దోమల బెడదకు భయపడి, ఇంట్లోకి వెళ్తే ఉక్క పోత భరించలేక ప్రజలు అర్ధరాత్రి కరెంట్ కోసం కొట్టుమిట్టాడారు. కరెంటు కోతలు అధికారికంగా చేస్తున్నారా..? అనధికారికంగా చేస్తున్నారో...?తెలియక సతమతమవుతున్నారు. గత కొన్నేలుగా విద్యుత్ అంతరాయం ఎరుగని ప్రజలు ప్రస్తుత కోతలతో, ఎటు పాలు పోలేని ప్రజలు ఆరుబయట దోమలతో సహజీవనం చేస్తారు.

# పొన్నంపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదు

**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధిః** రాష్ట్ర బిసి, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌పై బిజెపి ఎంపి అభ్యర్థి బండి సంజయ్‌తో పాటు హుస్నాబాద్‌కు చెందిన నాయకులు చేసిన వ్యాఖ్యలను కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ పద్మాకర్ రెడ్డి ఖండించారు. పొన్నంపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. కరీంనగర్‌లోని డిసిసి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పొన్నం ప్రభాకర్ ఒక కడిగిన ముత్యం లాంటి వారన్నారు. గడిచిన 5 ఏండ్లలో బండి సంజయ్ చేసింది కేవలం తీగలగుట్టపల్లి రైల్వే బ్రిడ్జి నిర్మాణం మాత్రమేనన్నారు. ఆ పనులూ అరకొరగా జరుగుతున్నాయన్నారు. బండికి హిందీ, ఇంగ్లీష్




అసలే రాదని, ఇక పార్లమెంటులో ప్రజా సమస్యలపై ఎలా వివరిస్తారని ప్రశ్నించారు. బిజెపి నాయకులు మాతో వస్తే పొన్నం చేసిన అభివృద్ధిని చూపిస్తామన్నారు. రాబోయే ఎన్నికల్లో బండి సంజయ్ ఓటమి ఖాయమన్నారు. బిసి సెల్ జిల్లా అధ్యక్షుడు పులి ఆంజనేయులు గౌడ్ మాట్లాడుతూ పొన్నం ప్రభాకర్‌పై వ్యాఖ్యలు చేసే బిజెపి నాయకులు నోరు అదుపులో పెట్టుకోవాలన్నారు. ఎన్నికల అనంతరం ఎర్రగడ్డలో బండికి గది సిద్దంగా ఉందన్నారు. హుస్నాబాద్‌లో బిజెపి అభ్యర్థికి డిపాజిట్ రాలేదని పేర్కొన్నారు. మతం పేరుతో రాజకీయం చేసే మోడీ రాజ్యాంగాన్ని మారుస్తామని చెబుతుంటే బిజెపి నాయకులకు సిగ్గనిపించటం లేదా అని ప్రశ్నించారు. విలేకరుల సమావేశంలో నాయకులు రహమతుస్సేన్ హైమద్ అలీ, ఎస్ఏ మోసిన్, రామిడి తిరుపతి, ధర్నా సింగ్, బొబ్బిలి విక్టర్, కుంబాల రాజ్ కుమార్, అమీర్, సిరికొండ శివప్రసాద్, గంగుల దిలీప్, పోరండ్ల రమేష్ తదితరులున్నారు.

## ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు ధాన్యం కొనుగోలు చేయాలి



**ప్రజాపక్షం/శంకరపట్నంః** రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు ధాన్యం కొనుగోలు చేయాలని టిపిసిసి సభ్యుడు, శంకరపట్నం మాజీ జడ్పిటిసి బత్తిని శ్రీనివాస్ గౌడ్ అన్నారు. మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. మండల పరిధిలోని ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో అధికారులు, చైర్మన్లు, పాలకవర్గ సభ్యులు ప్రత్యేక చొరవ తీసుకుని రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా కొనుగోళ్లు సజావుగా జరిగేలా చూడాలని, ఎలాంటి కోతలు లేకుండా దిగుమతి చేసే విధంగా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరారు. రైతులు నాణ్యతను పాటించి ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో ధాన్యాన్ని విక్రయించాలన్నారు. వాతావరణంలో మార్పుతో ధాన్యాన్ని వేగవంతంగా తూకం వేసి మిల్లర్లకు తరలించాలన్నారు. సమావేశంలో మండల అధ్యక్షుడు బసవయ్య, కాంగ్రెస్ యూత్ మండల అధ్యక్షుడు మహమ్మద్ ఇషాముద్దీన్, బిసి సెల్ మండల అధ్యక్షుడు నాంపల్లి తిరుపతి, రైతు సెల్ మండల అధ్యక్షుడు తుమ్మేటి రాజిరెడ్డి, నాయకులు కల్లెపల్లి రాజయ్య, గొడిశాల ప్రవీణ్, బొంగోని శ్రీనివాస్ తదితరులున్నారు.

## కరీంనగర్ బిఆర్ఎస్ అభ్యర్థి వినోద్ నామినేషన్ దాఖలు

**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధిః** కరీంనగర్ పార్లమెంటు బిఆర్ఎస్ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్ శనివారం నామినేషన్ పత్రాలను ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ పమేలా సత్పతికి అందజేశారు. ఎన్నికల రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు, నేతలతో కలిసి నామినేషన్ పత్రాలను అందజేశారు. ఇందులో కరీంనగర్, హుజురాబాద్ ఎమ్మెల్యేలు గంగుల కమలాకర్, పాడి కౌశిక్ రెడ్డి, మానకొండూర్ మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్, ఎండి జమీలొద్దీన్‌లు పాల్గొన్నారు. కాగా కరీంనగర్ ఎంపి స్థానానికి పోటీ చేసేందుకు ఇద్దరు స్వతంత్ర అభ్యర్థులు శనివారం నామినేషన్ పత్రాలను ఎన్నికల రిటర్నింగ్ ఆఫీసర్, కలెక్టర్ పమేలా సత్పతికి అందజేశారు. కోహెడ మండలం వెంకటేశ్వర పల్లి గ్రామానికి చెందిన పిడిశెట్టి రాజు, జమ్మికుంటకు చెందిన రాపోలు రామ్‌కుమార్ భరద్వాజ్ నామినేషన్లను దాఖలు చేశారు. నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమైనప్పటి నుంచి ఇప్పటి వరకు మూడు రోజుల్లో మొత్తం ఆరు నామినేషన్లు దాఖలయ్యాయి.

## ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు విధులు నిర్వర్తించాలి

**ప్రజాపక్షం/జగిత్యాల ప్రతినిధిః** జగిత్యాల ఎన్నికల అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి ఎన్నికల విధులను పకడ్భందీగా నిర్వహించాలని నిజమాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం వ్యయ పరిశీలకులు డి.ఎం. నింజే అన్నారు. శనివారం కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్‌లో జిల్లా ఎన్నికల విభాగం అధికారులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వ్యయ పరిశీలకులు నింజే మాట్లాడుతూ ఎన్నికలకు సంబంధించిన అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించాలని, మాడల్ కోడ్ అమలు పరచాలని అన్నారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు విధులు నిర్వహించాలని అన్నారు. జిల్లా కలెక్టర్ షేక్ యాస్మీన్ భాషా మాట్లాడుతూ జిల్లాలో ఎన్నికలకు సంబంధించిన అన్ని టీమ్‌లను ఏర్పాటు చేశామని, అధికారులు సిబ్బంది ఎన్నికల విధులు నిర్వహిస్తున్నారని వివరించారు. అనంతరం జిల్లా మానిటరింగ్ సెల్,



కంట్రోల్ రూం, మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ సెల్‌లను ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల , కోరుట్ల ఆర్డీవోలు మధుసూధన్, ఆనంద్‌కుమార్ జిల్లా ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి సత్యనారాయణ, డిప్యూటీ సీఈవో రఘువరన్, ఇన్ కమ్ టాక్స్ అధికారులు, ఏఈవోలు, తహసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు

## ముఖ్యమంత్రి చెప్పే మాటలు పచ్చి అబద్ధాలు

**ప్రజాపక్షం/గంగాధరః** తెలంగాణలో 3 ఎస్సీ రిజర్వుడ్ ఎంపి స్థానాలు, కంటోన్మెంట్ ఎస్సీ రిజర్వుడ్ అసెంబ్లీ స్థానాల్లో ఒక్క టికెట్ కేటాయించకుండా కాంగ్రెస్ చేసిన ద్రోహం పట్ల మాదిగ ప్రజల హృదయాలు ఆవేదనతో రగిలిపోతుంటే సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడిన మాటలు పుండు ముందు కారం చల్లినట్లుగా ఉందని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు బెజ్జంకి అనిల్ మాదిగ అన్నారు. జరిగిన తప్పును సరిదిద్దుకోకుండా రేవంత్ మాదిగలతో వైరం పెంచుకోవడానికి సిద్దంగా ఉన్నారని, అందుకు మాదిగలు సైతం యుద్దానికి సిద్ధమేనన్నారు. రామడుగు మండలం శ్రీరాములపల్లిలో విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. రేవంత్ రెడ్డి ప్రజల ముందు ముఖ్యమంత్రిస్థాయిలో అబద్దాలు చెప్పడం సరికాదన్నారు. ఎస్సీ వర్గీకరణ కోసం సుప్రీం కోర్టులో నియమించిన ఉద్దండుడైన అడ్వకేట్ ఎవరో, ఆయన పేరు ఏమిటో బయటపెట్టాలన్నారు. ఫిబ్రవరి 6, 7, 8 తేదీలలో సుప్రీం కోర్టులో విచారణ జరిగితే 6వ తేదీన మంత్రి దామోదర రాజనర్సింహ నేతృత్వంలో సుప్రీం కోర్టుకు వచ్చిన బృందం ప్రెస్‌మీట్ పెట్టి వివేక్ టాంకా




అనే న్యాయవాదిని తెలంగాణ ప్రభుత్వం తరపున నియమిస్తున్నట్లు ప్రకటించారన్నారు. 7న జరిగిన విచారణలో వివేక్ టాంకా పాల్గొనలేదన్నారు. మరి ఎవరు వాదనలు వినిపించారో రేవంత్‌రెడ్డి సమాధానం చెప్పాలన్నారు. మాదిగలకు అన్యాయం చేస్తే రేవంత్‌ను కుర్చీ నుంచి దించుడు ఖాయమన్నారు. చేసిన తప్పులు సరిదిద్దుకుని పార్లమెంటు స్థానాల్లో మాదిగలకు తగిన ప్రాతినిధ్యం ఇవ్వాలన్నారు. ఎంఆర్‌పిఎస్ నియోజకవర్గం ఇంచార్జి తడగొండ శంకర్, మల్యాల వినయ్ సాగర్, చంటి జితేందర్, కొత్తూరి రాజన్న, సముద్రాల శ్రీనివాస్, మల్యాల మధు, బూతకూరి రామయ్య, చంటి లచ్చయ్య తదితరులున్నారు.

## పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్‌కే ప్రజామిత్ర మద్దతు

**ప్రజాపక్షం/కరీంనగర్ః** పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి, ఇండియా కూటమికి మద్దతుగా గత అసెంబ్లీ ఎన్నికల ముందు నుంచే ప్రజామిత్ర ప్రోగ్రెసివ్ డెమోక్రటిక్ ఫ్రంట్ మద్దతిస్తుందని ప్రజామిత్ర రాష్ట్ర అధ్యక్షుడు కొరివి వేణుగోపాల్ అన్నారు. శనివారం ప్రెస్‌భవన్‌లో విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. ఈ



పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ, ఇండియా కూటమి అభ్యర్థుల గెలుపుకు తమ సంస్థ తరపున మద్దతు తెలియజేస్తున్నామన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దె దించాలని ప్రజామిత్ర ఎన్నో కార్యక్రమాలు నిర్వహించిందన్నారు. అవినీతి బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని తెలంగాణ ప్రజలు ఓడించారని తెలిపారు. గత పది సంవత్సరాల నుంచి కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వాన్ని గద్దె దించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. దేశాన్ని అభివృద్ధి పథంలో నడపడంలో బిజెపి కేంద్ర ప్రభుత్వం గోరంగా వైఫల్యం చెందిందని ఆరోపించారు. పొద్దస్తమానం దేవుడంటూ ప్రజల్ని మభ్యపెడుతూ ప్రజలకు , దేశానికి అందని అభివృద్ధిని మరిపించడానికి ప్రయత్నం చేస్తుందని ఆరోపించారు. బిజెపిని ఈ ఎన్నికల్లో ఓడించి తగిన గుణపాఠం చెప్పాలన్నారు. బిజెపి, బిఆర్ఎస్‌ల నాటకాలు ప్రజలకు అర్థమయ్యిందన్నారు. ప్రజలు కాంగ్రెస్‌కే ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. సమావేశంలో సిగిరి శ్రీధర్, బాపురెడ్డి, తరల్ల నరసయ్య, నేత కిషన్‌లు పాల్గొన్నారు.

## మంత్రి పొన్నంను కలిసిన హైమద్ అలీ




**ప్రజాపక్షం/కరీంనగర్ః** ఇటీవల నగర కాంగ్రెస్ మైనార్టీ సెల్ చైర్మన్‌గా నియమితులైన హైమద్ అలీ శనివారం నగర కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్.ఏ మోసిన్‌తో కలిసి జిల్లా మంత్రి పొన్నం ప్రభాకర్‌ను వారి కార్యాలయంలో కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. తనకు కేటాయించిన పదవి పట్ల బాధ్యతగా వ్యవహరిస్తానని, ఈ లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి గెలుపు కోసం మైనార్టీలను ప్రత్యేకంగా ఓటు అభ్యర్థించడంతో పాటు వారికి కాంగ్రెస్ పార్టీ సంక్షేమ పథకాలను వివరిస్తానని పొన్నం ప్రభాకర్ హైమద్ అలీకి తెలియజేశారు. మైనార్టీల సంక్షేమం పట్ల గతంలో కాంగ్రెస్ తీసుకున్న నిర్ణయాలపై విస్తృత ప్రచారం చేయాలని పొన్నం ఆదేశించారు.

## చేనేత ఐక్యవేదిక రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా గంగ మల్లేశం



**ప్రజాపక్షం/పెగడపల్లిః** జగిత్యాల జిల్లా పెగడపల్లి మండలంలోని నందగిరి గ్రామానికి చెందిన గాజుల గంగ మల్లేశంను తెలంగాణ చేనేత ఐక్యవేదిక రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా నియమించినట్లు రాష్ట్ర అధ్యక్షుడు రాపోలు వీర మోహన్ నియామకపు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. గతంలో గాజుల గంగ మల్లేశం రాష్ట్ర కార్యదర్శిగా పనిచేసిన ఆయన సేవలను గుర్తించి రాష్ట్ర ఉపాధ్యక్షులుగా నియమించినట్లు తెలిపారు. ఈ సంధర్భంగా మల్లేశం మాట్లాడుతూ చేనేత కార్మికుల హక్కుల పరిరక్షణకు, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు.

## చొప్పదండి శ్రీచైతన్య కళాశాలలో జాబ్‌మేళా

**ప్రజాపక్షం/చొప్పదండిః** చొప్పదండి మండల కేంద్రంలోని శ్రీ చైతన్య జూనియర్ కళాశాలలో ఈ నెల 25న ఎంఎస్ఎన్ లేబరేటీస్ ఫార్మాక్యుటికల్ కంపెనీ ఆద్వర్యంలో ప్లేస్‌మెంట్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు కళాశాల కరెస్పాండెంట్ అమిరిశెట్టి రత్నాకర్ రెడ్డి, ప్రిన్సిపాల్ గుండేటి వెంకటరమణలు తెలిపారు. ఈ ప్లేస్‌మెంట్ డ్రైవ్‌లో 2023, 2024 ఇంటర్‌లో మొదటి ప్రయత్నంలో పాస్ అయిన వారు తమ వెంట ఎస్ఎస్‌సి జిరాక్స్, ఇంటర్ షార్ట్‌మెమో, ఒక పాస్‌పోర్టు సైజ్ కలర్ ఫోటో, ఆధార్ కార్డు తెచ్చుకోవాల్సిందిగా విధ్యార్థులను కళాశాల యాజమాన్యం కోరింది.

## శ్రీరామ పట్టాభిషేక నాట్య ప్రదర్శన



**ప్రజాపక్షం/జమ్మికుంటః** జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని రైల్వే స్టేషన్ సమీపంలోని సీతా రామచంద్ర స్వామి ఆలయంలో శుక్రవారం రాత్రి గరుడ సేవ (చిన్న రథోత్సవం) కార్యక్రమం నిర్వహించారు. ఈ సంధర్భంగా జోశ్విక నాట్య కళాక్షేత్రం బృందం గురువు భాదేలా స్వప్నలత విధ్యార్థుల ఆద్వర్యంలో శ్రీరామ చంద్రమూర్తి జీవిత చరిత్రను నృత్య రూపంలో ప్రదర్శించారు. కార్యక్రమంలో నాట్య కళాబృందం గురువుతో పాటు విధ్యార్థులు బాదేల యశస్విని, సహస్ర, రూపిని, సామ్రాట్, సాత్విక, శాలిని, సంహిత, సరయు, లౌక్య, వైభవి తదితరులు పాల్గొన్నారు.

# కళాకారులకు కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట

**ప్రజాపక్షం/ముత్తారం :** కళాకారులకు కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు చొప్పరి సదానందం, మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ అన్నారు. ముత్తారం మండలం అడవీ శ్రీరాంపూర్ గ్రామానికి చెందిన కొలిపాక శ్రీకాంత్ ఒక త ల్లి తన పిల్లల కోసం కష్టసుఖాలు, అవమానాలు భరిస్తూ పిల్లల భవిష్యత్తు కోసం అహర్నిశలు శ్రమిస్తూ తల్లిపడే బాధల ను వివరిస్తూ రచించిన రూపొందించిన అమ్మ కథ వీడియో సాంగ్ను కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు చొప్పరి సదానందం, మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ శనివారం మండల కేంద్రంలోని కాసర్ల గడ్డ వద్ద ఆవిష్కరించారు. యువకుడు కొలిపాక శ్రీకాంత్ అమ్మ కథపై పాట రాసి, చిత్రీకరణ చేసి అమ్మ గొప్పతనాన్ని వివరించడం గొప్ప విషయమని అన్నారు. యువతీ యువకులు కథ రాసి, అ కథను వీడియో సాంగ్గా చిత్రీకరించడం చాలా సంతోషంగా ఉందని తెలి పారు. ఇలాంటి మరెన్నో వీడియో సాంగ్ను చిత్రీకరించి సోషల్ మీడియా ద్వారా గుర్తింపు సాధించాలని, కళాకారుల కళా నైపుణ్యానికి కాంగ్రెస్ పార్టీ అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తుందని తెలి పారు. ఈ కార్యక్రమంలో వ త్తారం మాజీ సర్పంచ్ తూటి రజిత రఫీ, పెద్దపల్లి జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు మద్దెల రాజయ్య, మండల మైనార్టీ అధ్యక్షుడు వాజిద్ పాషా, శ్రీనివాస్, ముత్తారం మండల సోషల్ మీడియా ఇన్ ఛార్జి కోల విజయ్ గౌడ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలతో పాటు పాల్గొన్నారు.




## పేదింటి అమ్మాయి పెళ్లికి ఆర్థిక సహాయంఅందజేత

**ప్రజాపక్షం/రామగిరిః** పెద్దపల్లి జిల్లాక మాన్ పూర్ మండల కేంద్రం లోని ఇస్లాం నగర్ కు చెందిన పేద అమ్మాయి సానియా పెండ్లికిఇరువైనాలుగు వేల రూపాయలను సీనియర్ జర్నలిస్టు జబ్బర్ ఖాన్ ఆధ్వర్యంలో శనివారం అందజేశారు. తమ కూతురు వివాహానికి సహాయం చేయవలసిందిగా సానియా తల్లి కోరగా దీంతో జబ్బార్ ఖాన్ తమ బంధుమిత్రుల సహాయంతో ఎరువైనాలుగు వేల రూపాయలను జమ చేసి పెళ్లి సందర్భంగా కమాన్ పూర్ మండల కేంద్రంలోని కమ్యూనిటీ హాల్లో డబ్బులను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో షౌకత్ ఖాన్, లల్లు, బాబా, సయ్యద్, నజీబ్, పాల్గొన్నారు.

## విద్యార్థులకు సర్టిఫికెట్ల అందజేత

**ప్రజాపక్షం/పెద్దపల్లిటౌన్ః** తెలంగాణ భవన నిర్మాణ కార్మిక శాఖ, ఆంధ్రప్రదేశ్ & తెలంగాణ ప్రొడక్టివిటీ కౌన్సిల్ (APPC) ట్రైనింగ్ డిపార్ట్మెంట్ తెలంగాణ భవన నిర్మాణ కార్మికశాఖ లో నమోదు అయిన కార్మికుల పిల్లలకు ఉచితంగా కెరీర్ గైడెన్స్ మరియు రెస్యూమ్ ప్రిపరేషన్ గురించి పెద్దపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారము 2004/2024 నాడు వర్క్ షాప్ నిర్వహించారు. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిధిగా ఎపిపిసి ప్రాజెక్ట్ లీడ్ దాసరి రాజేంద్ర,ఎపిపిసి ప్రాజెక్ట్ ఇన్చార్జి డి. ప్రకాష్ హాజరైనారు.. ఈ సందర్భంగా రాజేంద్ర మాట్లాడుతూ యువతలో నైపుణ్యం కొరతను తీర్చడం కోసం ఆంధ్రప్రదేశ్,తెలంగాణ ప్రోడాక్టివిటీ కౌన్సిల్ మరియు తెలంగాణ భవన నిర్మాణ కార్మిక శాఖ ఆధ్వర్యంలో 41 రకాల కంప్యూటర్ కోర్స్ లను యాప్ ద్వారా ఆన్లైన్ లో ఉచితంగా శిక్షణ ఇచ్చి స్వయం ఉపాధి అవకాశలు కల్పిస్తుంది అన్నారు. ప్రకాష్ మాట్లాడుతూ ఏపీపీసీ మరియు తెలంగాణ భవన నిర్మాణ కార్మిక శాఖ ఆధ్వర్యంలో అందిస్తున్న ఈ శిక్షణ ను విద్యార్థిని విద్యార్థులు సద్వినియోగం చేసుకోని ఉపాధి అవకాశలు మెరుగు పరుచుకోవాలి అన్నారు.అనంతరం రాజేంద్ర గారు మరియు ప్రకాష్ గారు, వారి సిబ్బంది పాల్గొని 245 మంది విద్యార్థిని విద్యార్థులకు సర్టిఫికెట్స్ అందజేశారు.



## అక్రమంగా ఇసుక తరలిస్తున్న లారీ పట్టివేత

**ప్రజాపక్షం/ముత్తారం :** అక్రమంగా ఇసుక తరలిస్తున్న లారీని ముత్తారం పోలీసులు పట్టుకున్నారు. ముత్తారం మండలంలోని ఖమ్మంపల్లి మానేరు నుంచి ఇసుకను ట్రాక్టర్ల ద్వారా అక్రమంగా సీతంపేటకు తరలించి, అక్కడ డంప్ చేసిన అనంతరం అక్కడి నుంచి రాత్రి వేళల్లో గుట్టు చప్పుడు కాకుండా లారీలో అక్రమంగా ఇసుకను తరలిస్తున్నారన్న పక్కా సమాచారం రావడంతో ముత్తారం ఎస్ఐ మధుసూదన్ రావు అక్రమంగా ఇసుక తరలిస్తున్న ఎ పి36 టిబి 3969 నెంబర్ లారీ పట్టుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న ఎస్ఐ మధుసూదన్ కావు తెలిపారు. మండలంలోని ఎవరైనా అక్రమంగా ఇసుక తరలిస్తే చట్టపరంగా చర్యలు ఉంటాయని, ఎలాంటి అక్రమ దందాలపైన సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు అందించాలని మండల ప్రజలను ముత్తారం ఎస్ఐ మధుసూదన్ రావు కోరారు.




## పట్టుబడిన 5 వాహనాలకు 25న వేలం

**ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి :** వివిధ కేసులలో పట్టుబడిన 5 వాహనాలను ఏప్రిల్ 25న ఉదయం 11 గంటలకు పెద్దపల్లి ఎక్సైజ్ స్టేషన్ లో వేలం వేస్తున్నట్లు జిల్లా ఎక్సైజ్ శాఖ అధికారి ఆర్.మహిపాల్ రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.వేలం వేయు వాహనాలలో హోండా షైన్, బజాజ్ పల్సర్, హీరో గ్లామర్, హోండా సిబి ట్విస్టర్ వాహనాలు రోడ్డు వర్త్ కండిషన్లో, టివిఎస్ స్టార్ సిటీ వాహనం స్క్రాప్ కండిషన్ లో ఉన్నట్లు, ఆసక్తి గలవారు వేలంలో పాల్గొనాలని జిల్లా ఎక్సైజ్ శాఖ అధికారి ఆర్.మహిపాల్ రెడ్డి ఆ ప్రకటనలో తెలిపారు.

## నిబంధనలు పాటించని పండ్ల గోదాములు సీజ్ చేస్తాం

**ప్రజాపక్షం/మంచిర్యాలటౌన్:** ప్రజల ఆరోగ్యాలను దృష్టిలో పెట్టుకుని పండ్ల గోదాముల యజమానులు నిబంధనలు పాటిస్తు పండ్లను పండించాలే కానీ ఎక్కువ మోతాదు మందులను వాడితే అలాంటి పండ్ల గోదాములను సీజ్ చేస్తామని మంచిర్యాల మున్సిపల్ కమీషనర్ ఎ.మారుతి ప్రసాద్ హెచ్చరించారు. శనివారం మంచిర్యాల పట్టణంలోని పలు పండ్ల గోదాములపై ఆకస్మికంగా పట్టణ ఫుడ్ ఇన్స్పెక్టర్ వి.వాసురామ్తో కలిసి తనిఖీలను నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని పలు పండ్ల గోదాములలో సీజన్కు అనుగుణంగా మామిడిపండ్లు, సపోట ఇతర పండ్లను పండించే విధానాలను పరిశీలిస్తు ఆయా పండ్ల గోదాముల యజమానులతో వివరాలను అడిగి తెలుసుకున్నారు. నిబంధనల ప్రకారం పది కిలోల పండ్లకు ఒక ప్యాకెట్ ఇథెప్పన్ మాత్రమే ఉపయోగించి పండించాలని కానీ ఎక్కుల మోతాదులో ఈ ప్యాకెట్లు వాడకూడదని అలా వాడి త్వరగా పండ్లను పండించాలని ఆశపడి ప్రజల ఆరోగ్యాలతో చలగాటం ఆడితే అలాంటి వారిని వదిలేది లేదని తప్పకుండా చర్యలు తీసుకుంటామని అలాగే గోదాములను సీజ్ చేస్తామని హెచ్చరించారు. ఈ తనిఖీలలో కమీషనర్తో పాటు మున్సిపల్ రెవెన్యూ అధికారి కె.శ్రీనివాసరెడ్డి, రెవెన్యూ ఇన్స్పెక్టర్ ఎండి మజార్, సిబ్బంది పాల్గొన్నారు.



## ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన శ్రీ మాల



**ప్రజాపక్షం /సుల్తానాబాద్ :** సహకార శాఖ ఆధ్వర్యంలో సింగిల్ విండోల నిర్వహణలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను శనివారం జిల్లా సహకార శాఖ అధికారి శ్రీ మాల పరిశీలించారు,సుల్తానాబాద్ మండలం కనుకుల పి పి సి రాముని పల్లి సెంటర్ ను శ్రీ మాలతోపాటు అసిస్టెంట్ రిజిస్ట్రార్ సువర్ణ లు సందర్శించి సిబ్బందికి తగు సలహాలు సూచనలు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రాలకు వచ్చిన ధాన్యాన్ని వెంట వెంటనే కాంట పెట్టి మిల్లులకు ధాన్యం పంపించాలన్నారు, ఈ కార్యక్రమంలో శంకరయ్య, దేవేందర్,ఉన్నారు.

## తోటమాలి కార్మికులకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ



**ప్రజాపక్షం/రామగిరి :** వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని రామగుండం ఆర్జే త్రీ యాజమాన్యం తోటమాలి కార్మికులకు నర్సరీ కార్మికులకు పని వేళలు మార్చి ఓఆర్ఎస్ ప్యాకెట్స్ నుసింగరేణి కాలరీస్ కాంట్రాక్టు వర్కర్స్ కు ఐఎఫ్టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆకుల వెంకన్న చేతుల మీదుగా శనివారం అందజేశారు.ఐఎఫ్టీయూ విజ్ఞప్తి మేరకు ఆర్ జి 3 జిఎం సుధాకర్ రావు ఫారెస్ట్ డిజిఎం కర్ణ స్పందించికార్మికులకు పని వేళలు మార్చి ఓఆర్ఎస్ ప్యాకెట్స్ అందజేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో శేఖర్, నరేందర్ మహేందర్, నరేష్, సంతోష్ రేణుక, వాక్య తిరుమల, లక్ష్మి , పద్మ తదితరులు పాల్గొన్నారు.

## సంజయ్కి అత్యధిక మెజారిటీతో గెలిపించాలి

**ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట:** ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో బీజేపి గిరిజన మోర్చా పార్లమెంట్ ఇన్చార్జ్గా శ్రీరాములు నియమితులై బాకురుపల్లి తండాకు శనివారం వచ్చారు. కరీంనగర్ పార్లమెంట్ అభ్యర్థిగా బండిసంజయ్ను ఎంపీ గా అత్యధిక మెజారిటీ గెలిపించడానికి కృషి చేయాలని ప్రతి ఒక్క కార్యకర్త ఇందులో భాగస్వామ్యం కావాలని కోరారు,కార్యక్రమంలో కిషన్నాయక్, రాంసింగ్, గణేష్, జవహర్నాయక్, గుండ్యనాయక్, మహిళలు ఉన్నారు.

## వేసవికాలం పూర్తి అయ్యే వరకు తాగునీటి సరఫరాకు చర్యలు

**ప్రజాపక్షం/మంచిర్యాలప్రతినిధిః**
వేసవికాలం పూర్తి అయ్యే వరకు జిల్లా వ్యాప్తంగా ప్రజలందరికీ సరిపడా త్రాగునీటిని అందించే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. శనివారం జిల్లాలోని హాజీపూర్ మండలంలో గల ఎల్లంపల్లి ప్రాజెక్టును జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి. రాహుల్, మంచిర్యాల మున్సిపల్ కమీషనర్ మారుతి ప్రసాద్, మిషన్ భగీరథ ఈ.ఈ. మధుసూదన్ లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎల్లంపల్లి ప్రాజెక్టు సెగ్మెంట్ పరిధిలో వేసవికాలం పూర్తయ్యే వరకు నిరంతర త్రాగునీటి సరఫరాకు కార్యచరణ రూపొందించాలని అధికారులను ఆదేశించారు. మిషన్ భగీరథ ద్వారా ప్రతి ఇంటికి అందుతున్న త్రాగునీటి సరఫరా ప్రక్రియపై ప్రత్యేక దృష్టి సారించాలని, సమస్యలు తలెత్తినట్లయితే త్వరితగతిన పరిష్కరించేలా అధికారులు సమన్వయంతో పని చేయాలని తెలిపారు. మిషన్ భగీరథ పథకం క్రింద జిల్లాలో జరుగుతున్న నీటి సరఫరాపై ప్రతి రోజు నివేదిక అందించాలని తెలిపారు. నీటి వనరులు అందుబాటులో లేని ప్రాంతాలకు ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా త్రాగునీటిని సరఫరా చేసేందుకు చర్యలు చేపట్టాలని తెలిపారు. పైప్లైన్ల లీకేజీ సమస్యలు, బోర్వెల్ల మరమ్మత్తులను యుద్ధ ప్రాతిపదికన పరిష్కరించి నీటి సరఫరాను పున రుద్ధరించేలా త్వరితగతిన పనులు చేపట్టాలని తెలిపారు. వేసవి ఉష్ణోగ్రత అధికం అవుతున్న నేపథ్యంలో ప్రభావిత ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించాలని, వచ్చే 3 నెలలు ప్రతి ఇంటికి నీటిని అందించేలా కార్యచరణ రూపొందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్పార్టీ నాయకుడి హఠాన్మరణం

**ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట:** ఎల్లారెడ్డిపేట మండలంలో నివాసం ఉంటున్న కాంగ్రెస్ నాయకుడు తేజ్యానాయక్ హఠాత్తుగా కుప్పకూలిపోయాడు.అతడు వీర్నపల్లి లోని ఎర్రగడ్డతండా వాసిగా గుర్తించారు. ఆయన వలసవచ్చి చికెన్ సెంటర్ వ్యాపారం చేసుకుంటూ నడుపుకుంటున్నాడు. అతడికి భార్య భారతి, కుమారుడు గంగాధర్, కూతురు సరిత ఉన్నారు. కుమారుడు ఆంధ్రప్రదేశ్లోని నంద్యాలలో ఉన్నతవిద్యాభ్యాసం చేస్తున్నాడు.కూతురు డిల్లీ నగరంలో ఉంటుంది. వారు వచ్చేవరకు తేజ్యానాయక్ను ఫ్రీజర్లో ఉంచారు. దీంతో ఎర్రగడ్డతండాలో విషాదం నెలకొందని గ్రామస్థులు పేర్కొన్నారు. ఆదివారం అంత్యక్రియలు నిర్వహిస్తున్నట్లుగా బంధుమిత్రులు ఏర్పాటు చేస్తున్నారు. బండారిబాల్రెడ్డి, దొమ్మాటనర్సయ్య, సద్దిలక్ష్మారెడ్డి, కాంగ్రెస్ నాయకులు తమప్రగాడా సానుభూతిని వ్యక్తం చేశారు.

